# కోరిక

శ్రీసుభా

మనిషికన్నా, మనిషిలో మంచితనంమీద నమ్మకం ఉన్నవాడు భాస్కరం. అవసరమయితే అది ప్రశ్నించగల విశాల హృదయం వుంది. లేకపోతే అందరిలాగా, కాదు, చుట్టూ తను చూస్తున్న కొందరిలాగ ప్రవర్తిస్తే-తండ్రి చనిపోతూ మిగిల్చిపోయిన ఆస్తి నామమాత్రంగా చేతికి వస్తున్ననాడు, అప్పుల పట్టీ తలకు మించి భారమయిననాడు తన బాధ్యతని బాధని త్రోసి రాజనేవాడు ... సుగుణ - తండ్రి పోయిన పదకొండో రోజు నుంచీ పోరుతూనే వుంది.

'మంచి తనానికి హద్దుంది. ఇలా మంచికి తలొంచి నడుస్తూ పోతే మనలో మంచి గడమంచి అవుతుంది.'

'అరే... వూరుకో... యెవరైనా వింటారు...'

'అంతేగాని నా రొద మీకు పట్టదు ... ఉమ్మడి సంసారంలో తండ్రి మిగిల్చిన ఆస్తిని నలుగురూ పంచుకోవడం న్యాయం. అంతేగాని... యీ బాదరాయణ సంబంధం... ఆ ముసిలాయన చేసిన సిగ్గుమాలిన పనిని మెచ్చుకొని-దానికోసం తగుదునమ్మా అని తల పట్టుకుని ...'

'నువ్వు లోపలికి వెళ్ళు... నన్ను ఆలోచించుకోనివ్వు' వొక్కొక్కరే హితబోధ చేసి వెళ్ళిపోతున్నారు... భాస్కరం, నల్ల చేవ కర్ర పందిరి మంచం పై పడుకుని వర్తమానం నుంచి గతంలోకి వెడుతున్నాడు... తండ్రి కదులాడిన, మాట్లాడిన గుర్తులు, యాభై యేళ్ళ బ్రతుకుని-యిట్టే యే చీకూ చింతా లేకుండా చిద్విలాసంగా నెట్టుకొచ్చిన మనః ప్రవృత్తి లోతులకు తనూ వెళ్ళి ఆచూకీ తియ్యగల్గితే...

అధునాతనం వైపు గెంటబడుతున్న మనిషికి మిత ఆనందంతో పాటు అమిత దుఃఖం, మరింత వెసులుబాటే మిగులుతాయేమో... తాతయ్యకన్నా తనకి బ్రతుకు యిరకాటమై నిల్చిందనేవాడు తండ్రి... తన తరానికి-తాతయ్య రోజులకూ వున్న తేడా యేమిటి !! సమస్యలు శిఖరాగ్రాన చేరితే సతమతమయ్యే మనుష్యులు కన్పిస్తున్నారీరోజు. సమస్యల్ని-తేలిగ్గా ఛేదించి ఛేదించగలేవారట. ఆ రోజుల్లో అయితే తన తండ్రికి సమస్యలు లేవా !! వున్నాయి... అవి యెలాం

టివి !! ఆ యన చిటికిన వేలితో మీటిన వాటిని తనీ రోజు వో కొలిక్కి తెచ్చుకోలేక పోతున్నాడు...

అయన చుట్టూ కావలసిన వాళ్ళకి తల్లో నాలికగా మిగిలాడు. భారమైన సంసార చక్రాన్ని తెలిగ్గా తెలివిగా తిప్పాడు... బిడ్డల్ని వృద్ధిలోకితెచ్చి - వాళ్ళ భవిష్యత్‌కు వో నిర్దిష్టమైన పంథానిచ్చాడు.

అయితే యిది చుట్టూతా చాలా మంది తండ్రులు చేస్తారు. చేస్తున్నారు. అలాగే కన్నవాళ్ళ అదృష్టాన్ని గాలిలో దీపంమాదిరి వదిలిన వాళ్ళూ ఉన్నారు. నిజానికి యెవ రెంతచేసినా వ్యక్తిపరమైన అదృష్టం కూడా వుండాలేమో - సుఖపడాలంటే !!!

కానీ తన తండ్రి సీతారామయ్య అనే పేరుతో తన స్వంతానికి చుట్టూతా వాళ్ళు మెచ్చుకోలేని పన్లుకూడా చేశాడంటారు. తనకు తెలిసున్నంతవరకూ కూడా ఆయన్ని యెవరూ మెచ్చుకోలేదు. కన్నతల్లి కన్నీళ్ళుపెట్టుకుని, కాళ్ళు పట్టుకుని బ్రతిమలాడ్డం తనకి లీలగా గుర్తు. కావలసినవాళ్ళు కాదని అనే, చొరవ తీసుకోలేక మనస్సులోనే దేవుణ్ణి ప్రార్థించేవారు: కానివాళ్ళు ఆయన మొహం ఎదురుగుండా నే ఆయన చేతల్ని బాహాటంగా మెచ్చుకోవడం తను చూశాడు.

'వొరేయ్... యింట్లోరాద్ధాంతం అంతా ఆ రంగనాయక్కి తెలియదంటావా ... కన్నెరికం చేసిన మగవాణ్ణి మగడుగా నమ్ముకోవాలన్న నీతికి కట్టుబడే మనిషయినప్పుడు-మరో ఆడదాని అదృష్టం దోచుకోవడం తప్పని తెలియదంటావా ... నువ్వు చెప్పకూడదూ దానికి'

'నేనా' అనేవాడు ...

'చిన్నప్పటినుంచీ నాన్నతోకలిసి దానింటికి వెళ్ళేవాడివిగా ... దాన్ని నాన్న 'అమ్మ'అనమంటే అనీ—దాని చేతి వంటలుతిని అక్కడే నిద్ర పోయిన రోజులూ వున్నాయిగా...'

'ఉంటే మాత్రం... నేను ...'

తన గుండెల్లో నిండుకున్న వో విధమైన ఆప్యాయత—రంగనాయకమ్మ మీదది – ఆమె పట్ల గౌరవ భావం ... మాటలకు కళ్ళెం వేసేది ...


తండ్రి తనని చిన్నప్పటినుంచీ ఆ యింటికి తీసుకు వెళ్ళేవాడు. రంగనాయకి తండ్రికి కాళ్ళుపట్టడం, వట్టి వేళ్ళ విసినికర్రతో విసురుతూ కూర్చోవడం - తను - యేదో మూల వాగని హార్మోని పెట్టె మీద రాగాలు తియ్యడం మొదటి రోజు- ఆ రోజు అడిగాడు... 'అదెవరు నాన్నా' అని.

'మీ అమ్మరా' అన్నాడాయన.

'అమ్మింటిదగ్గ రుందిగా'

'యిదీ అమ్మే ... నీకు రెండమ్మలు.'

తను నమ్మలేదు... యీ మనిషి



అమ్మలా లేదు ... అదోలా వుంది ... రంగనాయకితో తండ్రి యేదో చెప్పి 'అమ్మా అని పిలువు' అన్నాడు. 'నే పిలవను. నా కొద్దీ అమ్మ' అన్నాడు.

'పిలంటూంకే' వీపున వాక్క తేశాడు ఆయన...

'అమ్మా'అంటూ రాగం మొదలు పెట్టాడు...రంగనాయకి ఆ రాత్రంతా తను యేడుస్తూంటే చంకన వేసుకుని పలకల వెండిగిన్నెలో పెరుగన్నం కలిపి, చందమామని పిలుస్తూ గోరు ముద్దలు తినిపించింది...

భయపెట్టి, బెదిరించినప్పుడు, మనిషికి దూరంగా వున్న వస్తువు మీద అప్యాయత పెరుగుతుందంటారు... యింటికి వచ్చిన తరువాత తల్లి యేం జరిగిందని అడిగితే తను నవ్వుతూ జరిగిందంతా చెప్పేవాడు.

'ఛీ వెధవా! దాని చేతి అన్నం తింటావా... యెప్పుడూ నాన్నతో అక్కడికి వెళ్ళకేం' అని లలితమ్మగారు కోపంతో కొట్టేది. తండ్రితో తనని అక్కడికి తీసుకు వెళ్ళద్దని చెప్పింది, తనముందు రంగనాయకమ్మని రాక్షసిగా చిత్రించేది.

ఇన్ని జరిగినా తండ్రి 'వస్తావురా' అని అడగ్గానే వెళ్ళాలనిపించేది. రంగానాయకి యింట్లో తీపి గారెలు, పూతరేకులు నోరూరుంచేవి. ఆవిడ గొంతెత్తి గోపాలుడి మీద పదం పాడితే తను చిన్నకృష్ణుడయిపోయేవాడు.

అమ్మ తననేనాడు ముద్దాడలేదు... పాటలు పాడి ఆడించలేదు... యింకాపోతే తండ్రి మీద రుసరుసల్ని, సంసారంలో చికాకుల్ని తనమీదే ప్రదర్శించేది. చిన్నతనంలో పసివాళ్ళని ప్రేమించకపోవడం, చేరదియ్యకపోవడం, కావాలని వాళ్ళని మనకు దూరం చేసుకోవడమే అవుతుంది... పైగా భయంకూడా పెడితే ఆమనిషి మనకు దూరమవడం, మనం చూస్తూండగానే మరో మనిషి అనరాభిమానాలకు ధారాదత్తమవడం చూడాల్సి వుంటుంది... ఆలోచించినప్పుడల్లా నాకు నవ్వొస్తుంది... నా చేతల్ని సమర్థించుకుందుకు ప్రయత్నిస్తున్నానేమో అని భయం పుట్టేది...

చూస్తూండగానే రంగనాయకి పక్కలో చంటిపిల్ల కన్పించింది... 'యెవరో తెలుసా బాబీ' అంది.

'ఉహూ...'

'నీ చెల్లెమ్మ' అని... 'నాన్నతో చెప్పు - యింటికివెళ్ళి, అమ్మ వినకుండా' అంది తిరిగి...

నాన్నతో చెప్పడం అమ్మ విననే వింది...

'వాడ్ని పాడు చేస్తున్నారు.. .మీ సౌడభ్యం మెచ్చుకోవలిసిందే' యిలాగే సంవత్సరాలు దొర్లిపోయాయి. చూస్తూండగానే తన చదువు, పల్లె వదిలి, పట్నం వెళ్ళి, ఆఖర్ని నగరంలో

విశ్రాంతి తీసుకుని, చివరగా - స్వగ్రామంలో తనకున్న భూముల్ని, అభిమానుల్ని, వ్యవసాయాన్ని గుర్తు చేసి వెనక్కి నెట్టింది. అసలు సంఘంలో లభించే స్థానానికి పునాది రాళ్ళు వేసుకుందుకు చదువు మొదలవుతుంది... అంతకుముందు అజ్ఞానపు అడివిలాటి మెదడులో ఆలోచనల్ని అంట్లుగా కట్టి, ఆచరణల నీళ్లుపోసి, అవి ప్రణాళికల మొదళ్ళేస్తూంటే ఆనందిస్తాం... ఈ లోపున హఠాత్తుగా అంతరాంతరాల్లో స్వంతానిదీ, చుట్టూతా వాళ్ళదీ, అవివేకం ముళ్ళకంచెల పేర ప్రబలితే- సహాయంకోసం సంఘాన్ని ప్రాధేయపడతాం... ఆ సంఘం కళ్ళొత్తుకుంటూనే అవకాశాల గునపాలు, కక్షల పారలూ చేతికిస్తుంది... ప్రభంజనుడై మనిషి దాంతో విరవీగుతాడు... నవ్వించిన నందనవనం నవ్వులపాలవుతుంది ... "స్వయంకృషి, వికటించినందుకు విచారించకు, పురుగులాంటి పొరుగువాడి ఆట కట్టించావు" అని హితబోధ చేస్తుంది... యెన్నో పాఠాలు, గుణపాఠాలు, మిగులుతాయి గుర్తుగా. అందరికీ యివే అనుభవాలు కాకపోవచ్చు కానీ, యిందులో కొన్నైనా యెదురవుతాయేమో...

తనకి, ఎంత కాదనుకున్నా— తనతో పెరిగిన రంగనాయకి కూతురు — చెల్లెలే అవుతుంది... భాస్కరం తన చుట్టూ ఎంతోమంది అన్నదమ్ములు, అన్నాచెల్లెళ్లూ చదువుకోడం చూశాడు... విశాలతో తనేనాడూ ధైర్యంగా మాట్లాడలేదు. అటు ఆ అమ్మాయిని-తననీ అందరూ వేళాకోళాలు పట్టించేవారు ... విశాల రంగనాయకనే మేకగత్తె కూతురవొచ్చు. అదే లలితమ్మగారి బిడ్డయితే యిలా యాగీ చెశేవారేనా ?! కనీసం సీతారామయ్యగారి కూతురిలా ఎందుకు గౌరవించకూడదు. అయిన వాళ్ళముందు బాధ వెళ్లడిస్తే వోదార్చేవారు... "లక్షమంది లక్ష అంటారు. అందుకని ఆడపిల్లలా యేమి"టుని.

"అది కాదురా ... విశాల ఏమనుకుని బాధపడుతోందో"

ముఖ్యంగా అందుకే చదువంటే అసహ్యం. పట్నం అంటే విరక్తి

---



చేతిమీదా మొహంమీద పలాస్త్రీలతో వున్న గుమాస్తాని మేనేజరుగారు కారణం అడిగారు.

"రాత్రి మా ఆవిడతోటి ఘర్షణ పడ్డానండి."

"మరి మీ ఆవిడ పూర్నించి రావడానికి ఇంకా రెండు రోజు లవుతుందని అన్నావను కుంటా—"

"నేనూ అలాగే అనుకున్నానండి."

కల్లాయి. వెలవెలబోతున్న డిగ్రీ పుచ్చుకుని యింటికి వచ్చేశాడు... దాన్ని చూస్తే... కన్నీళ్ళు, అసహాయత, ఆవేదన–డబ్బు, కొద్దిపాటి విజ్ఞానం తుంపర, కొండంత అవివేకం కలిపి తయారుచేసిన కాగితం

పైచదువుకు యెవరు చెప్పినా, విముఖత చూపించానని తెలిసి రంగనాయకమ్మ కబురంపించింది...

"పెద్దవాడి వవుతున్నావు... అలా నలుగురూ చూస్తుండగా దానింటికి వెళ్ళకు" తల్లి అంటోంది...

'రహస్యంగా వెళ్ళాలా అమ్మా"... నవ్వు తెప్పించేది అమ్మ భయం...

"యిదీ చదువు మానేస్తానం టోంది- చూడు బాబీ" రంగనాయకమ్మ అనేది... "అన్నయ్యా చదివట్టు మరి" విశాలంది.

"మానేస్తానంటే మనమేం చేస్తాం"

"పోనీ మేళానికి వెడతావు టే"

ఆవిడ నవ్వేది...

"చూడన్నయ్యా నే యేడుస్తానంతే..."

నా చదువు – అటు విశాల చదువూ రెండూ ఆగిపోయాయి... ఆ రోజునే...

మరో మూడేళ్ళు తన జీవితంలో పెద్ద మార్పులే తెచ్చాయి ... తను సంసారి అయ్యాడు... సుగుణ అనే బంధం... భార్య రూపంలో వచ్చి తనని అనుబంధంతో బంధించింది...

అప్పుడప్పుడు నాన్న వంటిగా చూసి తనతో చెప్పేవాడు ... "విశాలకి పెళ్ళి చెయ్యాలిరా... ఆ మగనలుసు చదువుంది ... ఆ రోజునే నాకు మనశ్శాంతి... లేకపోతే మీకు న్యాయంచేసి, వాళ్ళకి అన్యాయం జరిపినట్టు కాదా..."

చటుక్కున తల్లి వచ్చి అనేది... "ఆ వున్న ఆస్తి అమ్మెయ్యండి. తీరిపోతుంది... యాభై యేళ్ళొచ్చి... నలుగురూ నవ్వుతారన్నైనా లేదు..."

"నవ్వడం దేనికి."

"చేసినదానికి... యేమిటి మీరు చెయ్యబోయే నిర్వాకం. ఇంట్లో మేం వున్నామనీ, మీ, వాళ్ళ గౌరవం అనీ లేకుండా చేశారు... అది మీకు మందు పెట్టింది బాగా... అవ్వ..."

"నువ్వు పొరపడుతున్నావు ... రంగనాయకి నాకు మందుపెడితే... యిలా కాదు, మనిల్లు మరో రకంగా, మీరు మరో విధంగా వుండేవాళ్ళు..."

• • •

---

* తెలుగు సినిమా కథలు మూడు రకాలు : బెంగాలీ కథలు, హాలీవుడ్ నుంచి వచ్చిన బెంగాలీ కథలు, బెంగాలీనుంచి వచ్చిన తమిళ కథలు.

తండ్రి పోయేముందు, పోతా డనగా రాత్రి తనని పిల్చి ఆయన చెప్పిన విషయాలు, వెల్లడించిన నిజాలు నిజంగా నమ్మలేనివి ... ఒక్కొక్క నిజం మెరుపై కళ్లు మిరుమిట్లు గొలిపించింది.

"మీ రందరూ యేదో చెట్టు నీడన బ్రతికీడుస్తారు. నా కా ధైర్యం వుంది ... కానీ రంగనాయకి అలా కాదురా ... నన్ను నమ్ముకున్న మూలంగా సంసారాన్ని నామ మాత్రంగా నెట్టు కొచ్చింది ... ఒక విధంగా వాళ్ళ కుల వృత్తిని దారి తప్పించి యివాళ్టి రోజు వాళ్ళకు విషమ పరిస్థితి కల్గించింది నేనే. విశాల పెళ్ళి, సుధాకరం చదువు తప్పనిసరి ... కానీ రంగడి దగ్గర యేం మిగిలిందని, నేనేం మిగిల్చానని ..." నాన్న నాకు చెప్పాల్సినవి చెప్పి- కొండంత భరోసా నానుంచి తీసుకుని వెళ్ళిపోయారు ... ఆయనలో దాగిన బాధని-తపన నాకు ధారాదత్తం చేశారు ... నీతిగా బ్రతుకుతున్నవాళ్లు, మడిగట్టుకున్నవాళ్ళు ఆయన నిర్ణయాన్ని తేలిగ్గా నెట్టి పారేస్తారని నాకు తెలుసు ... కానీ తనుగా చేసిన తప్పుకు, పరిహారం చెల్లించుకోవాలనే ఆయన సదుద్దేశం తప్పెలా అవుతుంది.

నాన్నగారు పోయి నలుగురూ రోదిస్తున్నప్పుడు, రంగనాయకమ్మకి కబురు పంపించాలనిపించింది తనకు. ఇరవైయేళ్ళు, బ్రతుకులో బ్రతుకుగా పెనవేసుకుపోయి, మమతలు పెంచిన మనిషి మరో లోకానికి పోతూంటే కడసారి చూపుకు నోచుకోనివ్వకుండా అడ్డుపెట్టిన బంధువులమీద, చుట్టూ జనంమీద అసహ్యం వేసింది.

ఆపుకోలేక ఆస్తి పంపకాలు జరిగేటప్పుడు తన నిర్ణయం అందరితో చెప్పేశాడు ... అందర్నీ వొప్పించాలని ధీమాతోనే మనసులో మాట బయటపెట్టాడు.

"ఏమిటి రంగనాయకమ్మకి ఆస్తిలో వాటా?

పెద్దన్నగారు కొయ్యబారిపోయాడు ...

"ఇల్లంతా దోచుకున్నది చాలక దానికి ఆస్తిలో వాటా - అది కావాలంటే మాత్రం నీకు నోరెలా వచ్చింది మరిదీ చెప్పడానికి"

"ఇవన్నీ చూస్తూ బ్రతికుండడం నా తలరాత" అమ్మ యేడుస్తోంది.

"మీకు తెలియదు .. ఆవిడ నాన్నని నమ్ముకుని బ్రతికిన మనిషి ... యివాళ నాన్నగారు పోయారని ఆవిణ్ణి వేరుచేస్తే ... ఆయన మనస్సుకి ..."

"ఆయనకు నచ్చిన పనన్నీ బ్రతికుండగా నే తీర్చుకున్నాడు లేవయ్యా. ముట్టచెప్పాల్సింది ముట్టచెప్పేవుంటాడు ...

"మీకేమన్నా మతిపోయిందా ..

అప్పులతో తలమునిగేది ఆలోచించకుండా' సుగుణ అంది వంటిగా చూసి.

'నీకు తెలియదు సుగుణా... నాన్న కొన్ని పన్లు యెంత ధైర్యంగా చేసేవాడో మరికొన్నిటిని అంత రహస్యంగానూ వుంచేవాడు ఇది ఆయన కడసారి కోరిక...'

'అంటే...'

'మీరనుకున్నట్టు నాన్న ఆస్తిని ఆవిడకేం ధార పొయ్యలేదు. ఇంకా అక్కయ్యల పెళ్ళికి యింట్లో శుభ కార్యాలకు ఆవిడ డబ్బే వాడుకున్నాడు... మొన్న కాంతం పెళ్ళికి ఆవిడ నగలు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చాట్ట... మనం యివన్నీ మర్చిపోతే యెలా...'

సుగుణ క్షణం ఆలోచించి అంది 'యివన్నీ మీ అమ్మగారికీ అన్నయ్యలకూ తెలుసా'

'తెలియక పోవచ్చు'




'చెప్పి చూడండి ... అయినా యెవరూ నమ్మకపోవచ్చు.'

'ఎవరూ నమ్మరు సుగుణా... భార్య, తాళికట్టిన భర్తని మోసగించినా, లేకపోతే బొమ్మలా ఆడించినా యెవరూ అంతగా పట్టించుకోరు ... అదే ప్రేమించిన ఆడది — మగవాడికోసం బ్రతికినన్నాళ్ళూ ప్రాణం పెడుతూందంటే— పెట్టిందంటే, నమ్మలేం...'

'ఏం చెయ్యాలి...'

'చస్తాను సుగుణా... నా వాటా తెగ నమ్మేస్తాను ... ఆవిడ ఋణం తీర్చుకుందాం...'

'వారె వారె యేమిట్రా ఆ మాటలు' చీకట్లోంచి తల్లి వచ్చింది...

'మీరూ విన్నారా అత్తయ్యా..'

'విన్నానమ్మా ... అది ఆయనకే కాదు... వీడికీ మందెట్టింది. దానికి నగలూ, ప్రేమా యేమిట్రా వెర్రి నమ్మకం... ఆ నగలు ఆ మహారాజు చేయించినవి కావూ. బ్రతికినన్నాళ్ళూ ఆయన చేసిన సిగ్గుమాలిన పన్లు భరించాను. ఇక భరించలేనురా – మీరూ సిగ్గు విడిచి యిలా ప్రవర్తిస్తే...'

'నీకు తెలియదమ్మా...'

'నే నొప్పుకోను... నేను చచ్చిన తరువాత మీ యిష్టం వచ్చినట్టు చేద్దురుగాని...'

న్యాయాన్ని దాచిపెట్టమని సలహాలివ్వడం, అన్యాయాన్ని సహించమనడం, వ్యక్తిపరంగా

యిబ్బందుల్ని అనుభవించినప్పుడే కుదురుతుందేమో. అంత చీకట్లోంచి తడుముకుంటూ లేచి వీధిలోకి బయలు దేరాను...

'నువ్వా బాచీ ... అలా కూర్చో... అమ్మెలా వుంది' నాన్న గారి మరణం రంగనాయకమ్మ మీద యెంత క్రూరంగా కసి దీర్చు కుందో ఆవిణ్ణి చూడగానే అర్థమయ్యింది...

'నాన్నగారికి జరుపుతున్న క్రతువుల్లో నువ్వులేని లోటు కన్పించిందమ్మా... నీకు కబురంపించ లేకపోయాను ... యేమనుకోలేదు కదూ...'

'దానికేమిటి బాబూ... ఆయన్ని ఏకాంతంగా పూజించటం నా కలవాటే... నలుగురిలో తలెత్తుకు తిరగడానికి నాకు హక్కెక్కడవుంది చెప్పు... యెంతైనా వుల్లిపువ్వు మల్లె అవదు...

'అదేమిటమ్మా... అందరికీ అన్నీ తెలియక పోవచ్చు. నాకు తెలుసు. నాన్నగారి నీడగా...'

'ఊరుకో బాచీ' కళ్ళొత్తుకుంది.

'అమ్మా నాకో మాట అడగాలని వుంది... అడిగేదా'

'అడగు'

'నీకు పెద్దలు యిచ్చిపోయిన ఆస్తి యేమన్నా మిగిలిందా'

ఆవిడ క్షణం వింతగా చూసింది. నెరిసిపోయిన జుత్తు, నాన్నగారి వియోగంతో వత్తులయిన కళ్ళు, హరికేన్ లాంతరులో వెలవెల బోయాయి.

'ఉంది...'

'ఏ మాత్రం...'

'మనస్సు నిండుగా ఆత్మతృప్తి వుండాలన్నారు ... అది వుండనే నా వుద్దేశం...'

---



బంగారయ్యగారు ఎంత సంపాదించినా ఏం లాభం। ఎప్పుడూ కడుపునొప్పే పట్టెడన్నం తింటే అరిగేదికాదు. ఆయన ఆరోగ్యం గురించి మన కెందుగ్గానీ — ఆయన ఓ రోజు వందరూపాయలు ఖర్చు చేసి ఓ చిలకనికొని ముచ్చటగా భార్య చేతి కిచ్చాడు. చిలకమ్మ రెండు కాళ్ళకీ రెండు తాళ్ళున్నాయి. (ఎలా అన్నా(నా) ఆమె ఓ తాడు లాగింది. "గుడ్ మార్నింగ్" అంది చిలక. రెండోతాడు లాగింది "నమస్కారం" అంది చిలక. ఆవిడ మురిసిపోయి ప్రేమగా భర్తవేపు చూసి "రెండు తాళ్ళు ఒకేసారి లాగితే ఏమంటుందో" అంది.

"చట్ట విరిగేట్లు కింద పడతా – తెలివి తక్కువ దద్దమ్మా" అంది చిలక.

చమత్కారంగా ఆవిడ తప్పించా లని చెప్పిన జవాబు నవ్వు తెప్పి స్తూంటే అన్నాను.

'మీ కులంలో వాళ్లు డబ్బుని రాబట్టు కోవడం తప్పించి పోగొట్టు కోవడం యెరుగ రంటారు. నిజమేనా అమ్మా ...'

'మేం నలుగురి నుంచీ డబ్బుని రాబట్టుకుంటాం..అందుకే పోగొట్టు కునే దేమిటో అందరికీ తెలుసు... నమ్మకం ...'

'కానీ నీవిషయంలో పైది అబద్ధ మనీ వొప్పుకుంటావా ...'

'నాకా విషయంలో చింతలేదు బాచీ ... కానీ వొకందుకేబాధ... నేను దేవుణ్ణి నా యింటిలో యిరవై యేళ్ళు బంధించి ప్రేమించి, అంద రికీ కాకుండా చేశాననే ... అందుకే నేను నమ్మిన దేవుడు నన్ను కాదని వెళ్ళి పోయాడు ...'

'అటు భగవంతుడూ కాదనీ... యిటు యేం మిగిలిందని నువ్వు నిశ్చింతగా బ్రతుకీడ్వగలవు' అన్నాను...

రంగనాయకమ్మ నవ్వింది... వయసులో రసికుల కర్ణపుటాల్ని గింగుర్లెత్తించే నవ్వు, యవ్వనంలో ప్రేమపలుకుల పసిమిపూతతో చిక్క నై, ఆపైన సీతారామయ్యగారి ఆరా ధనలో అవ్యక్తంగా మారి, ఆ తరు వాత, అనుభవాల్ని ప్రతిధ్వనిస్తూ యీ నాటికి వేదాంత మిళితమైన జీవన సత్యాల్ని విప్పి చెపుతోందని పించింది...

'నువ్వూ, విశాలా, సుధాకరం.. మీరంతా ...'

అంతవరకూ దాచుకున్న నావుద్దే శాన్ని, నా ఆరాటాన్ని, నాన్నగారి ఆవేదన్ని, అన్నీ, పరిసరాలు మర్చి నన్నూ నా వునికినీ గుర్తు తెలియ కుండా చెప్పాను... నేను చెబుతో న్నంత సేపూ, ఆవిడలో భావాలు నిముషాలమీద రంగులుమారి, కోపా నికి జారి – ఆపైన వార్ధక్యం వూగిస లాడి వుక్రోషం తెప్పిస్తే, చేతకాని తనం గుర్తుచేసి కళ్ళవెంట నీటిని చిమ్మాయి.

'బాచీ ... యిన్నాళ్ళు నువ్వూ నన్ను యేడిపించావు... చాలు ... తీరలేదన్న కోరిక తీరిపోయింది.'

'అది కాదమ్మా ... నువ్వు నాన్న గారికి, మా కుటుంబానికి సహాయం చెయ్యడం అబద్ధమా ...'

'కాదయ్యా ... అందుకని ఇవేళ నా డబ్బునీ మీ డబ్బునీ వేరుచేసి చూడమంటావా ... నన్నింత ధైర్యంగా అడిగావు. ఇదే లలితమ్మ గారి ముందైతే అనగలవా. చెప్పు. నా బ్రతుకుని, పుటకనీ నువ్వు హేళన చెయ్యడానికి యింతకన్నా నిదర్శనం యేం కావాలి ...'

'మనసారా ప్రేమించినందుకు మారుగా మనుష్యులు పస్తులు పడు కోవడం మంచిదికాదు ... మా నాన్న గార్ని ప్రేమించి నువ్వేం పోగొట్టు కున్నావో నాకు తెలుసు.'

'నేనేం పోగొట్టుకోలేదు... ఆయన్ని ప్రేమించి లలితమ్మ సుఖాన్ని, మీయింటి ఆనందాన్ని

హరించాననే బాధ పడుతూ వుంటాను... అందుకే నేను సతమవుతూంటే యివాళ డబ్బుకోసం, ఛీ ఛీ...'

'నీకు తెలియదమ్మా... విశాల పెళ్ళి.. సుధాకరం చదువు...'

'విశాల పెళ్ళి మా నేస్తుంది సుధాకరం చదువా పేస్తాను.'

'వాళ్ళకి తండ్రి వుండేవాడనీ- వాళ్ళకి హక్కు వుందనీ'

'బాబీ. నాకేం చెప్పొద్దు. నువెళ్ళిపో.. నా కోసం నువ్వేం చేశావని తెలిసినా నేను బ్రతుకను. అది గుర్తుపెట్టుకో...'

కొండంత నిరాశతో తిరుగు ముఖం పట్టాను.. రంగనాయకమ్మ వైఖరి అర్థంకాలేదు. కనీసం తాకట్టులో నగలు తీసుకుందుకు కూడా వొప్పుకోలేదు.

ప్రేమించినందుకు, ప్రేమించబడ్డందుకు, కన్నీరే కానుకగా యేమనిషికీ మిగలకూడదన్న నా మామూలు కోరికను రంగనాయకమ్మగారు యెందుకు కాదందో నాకు తెలియరాలేదు.

కానీ అందరి ఆడవాళ్ళలాగ తనూ వో మగవాడికి అలిగా బ్రతకగల్గానన్న తృప్తి,తాళి కట్టించుకోని నేరానికి తల వొంచకూడదనీ, యెగతాళి వరంగా పొందకూడదనే పట్టుదల ఆవిడ నరనరాల్లో కలై, కోరికై, కదులాడ్డమే కారణమని, ఎవరికైనా యెలా తెలుస్తుంది...

□□□

